# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) సోమవారం29 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## మనుభాకర్‌కు ప్రధాని మోదీ స్పెషల్ విషెస్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



–మనుభాకర్‌కు ప్రధాని మోదీ స్పెషల్ విషెస్

పారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగంలో భారత అథ్లెట్ మనుభాకర్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మనుభాకర్‌కు స్పెషల్ విషెస్ చెప్పారు. 'పారిస్ ఒలింపిక్స్-2024లో భాగంగా దేశం తరఫున మొదటి పతకాన్ని గెలుచుకున్నారు. కాంస్య పతకాన్ని సాధించినందుకు అభినందనలు. భారత్ తరఫున షూటింగ్‌లో పతకం సాధించిన తొలి మహిళగా రికార్డుల్లోకెక్కి ఈ విజయం మరింత ప్రత్యేకం, అపురూపమైన విజయం! అంటూ ట్వీట్ చేశారు.

## మత్స్యకారులకు చిక్కిన 1500 కిలోల భారీ చేప

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



మత్స్యకారులకు చిక్కిన 1500 కిలోల భారీ చేపకృష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి వద్ద సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు 1500 కిలోల టేకు చేప చిక్కింది. క్రేన్ సాయంతో దీన్ని బయటకు తీశారు. చెన్నైకు చెందిన వ్యాపారులు ఈ టేకు చేపను కొనుగోలు చేశారు. భారీ చేప చిక్కడంతో చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు.

# వారి పేర్లతో ప్రభుత్వ పథకాలు హర్షణీయం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ప్రభుత్వ పథకాల పేర్ల మార్చడంపై హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అభినందనలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని అన్నారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామమన్నారు.పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం సముచితమన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని.. ఇందుకు భిన్నంగా– 'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలని ఆయన అన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ అంటూ గుర్తు చేసుకున్నారు. వారి దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయన్నారు.మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం గారు ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. కలాం గారి జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని పవన్ స్పష్టం చేశారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని.. ఆ మహనీయుల దివ్యాశీస్సులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఏపీ ప్రభుత్వం పలు పథకాల పేర్లను మార్చిన సంగతి తెలిసిందే. విద్యా వ్యవస్థలోని పలు పథకాలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించింది. ఇందుకు సంబంధించిన ప్రకటనను ఏపీ మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ద్వారా తెలిపారు. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని పలు పథకాలకు కొత్త పేర్లు పెడుతున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. జగనన్న అమ్మఒడి స్థానంలో తల్లికి వందనం.. జగనన్న విద్యా కానుక స్థానంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర.. జగనన్న గోరుముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం.. 'మన బడి నాడు-నేడు' స్థానంలో 'మన బడి-మన భవిష్యత్తు' పేర్లను ఖరారు చేశారు. స్వేచ్ఛ పథకం స్థానంలో 'బాలికా రక్ష'.. జగనన్న ఆణిముత్యాలు స్థానంలో అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లను ఖరారు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు, సమర్పించిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




హైదరాబాద్ పాతబస్తీలో లాల్ దర్వాజ బోనాల పండుగ ఘనంగా జరుగుతోంది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకుంటున్నారు భక్తులు. అమ్మవారికి ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టు వస్త్రాలు సమర్పించారు.లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రజా ప్రభుత్వంలో మొదటి బోనాల పండుగ అని అన్నారు. అమ్మ వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. పాత బస్తీ ప్రజలను మహంకాళి అమ్మవారు నిరంతరం కాపాడుతోందన్నారు. బోనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సీఎం ఆదేశాలతో అన్ని దేవాలయాలలో పూర్తి ఏర్పాట్లు చేశామని చెప్పారు.బడ్జెట్ లో హైదాబాద్ అభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయించామని చెప్పారు భట్టి. సకల సౌకర్యాలకు హైదరాబాద్ కేంద్ర కావడంతో ఇతర ప్రాంతాల వాళ్లు నివాసం ఉంటున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరంగా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆలయ కమిటీ.. ఇతర ప్రభుత్వ శాఖల కృషితో లాల్ ధర్వాజ బోనాల పండుగ ఘనంగా జరుగుతోందన్నారు భట్టి

## ఉదయం ఆరు గంటలకే పింఛన్

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:




ఆంధ్రప్రదేశ్లో ఆగస్టు నెల 1వ తేదీ ఉదయం ఆరు గంటలకే పింఛన్ పంఫిణీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మేరకు పంచాయత్ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖలో సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీ.వీరపాండియన్ అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు.ఆగస్టు 1వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచేరాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయఉద్యోగులంతా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్నిప్రారంభించేయాలని తెలిపారు. ఇప్పటికేసిబ్బందికి విధి విధానాలు, ముందుగాతీసుకోవాల్సిన చర్యల గురించి ఆదేశాలుపంపించారు. మొదటి రోజే 99 శాతం పంపిణీపూర్తి కావాలని టార్గెట్ పెట్టుకున్నామనిసాంకేతిక లోపం ఏదైనా వచ్చి పింఛన్ పంపిణీఆలస్యమైతే తర్వాత రోజు పూర్తిచేయాలన్నారు.పింఛన్ పంపిణీలో నిబంధనలను ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరికాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉండే పింఛన్ లబ్దిదారులంతా కూడా ఆగస్టు ఒకటో తేదీ నాటికి స్వగ్రామంలో అందుబాటులో ఉంటే మంచిదని అధికారులు సమాచారం పంపారు.

## సీఎం రేవంత్ అక్బరుద్దీన్ అన్నదమ్ములయ్యారన్నారు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



రాష్ట్రంలో ఎంఐఎం గోడమీది పిల్లిలాంటిదని, ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు చేరుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అధికారం పోగానే వారితో సంబంధాలు తెంపేసుకుంటుందని విమర్శించారు. పాతబస్తి లాల్ దర్వాజ బోనాల సందర్భంగా చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అన్నదమ్ములయ్యారన్నారు. అక్బరుద్దీన్ను డిప్యూటీ సీఎం చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారని చెప్పారు. దమ్ముంటే అక్బరుద్దీన్ కొడంగల్ నుంచి పోటీచేయాలని, డిపాజిట్ కూడా రాకుండా చేస్తామన్నారు.

## మృతుల కు రాహుల్ ప్రగాఢ సానుభూతి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాల పట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపర్చారు."దిల్లీలోని ఓ భవనం బేస్మెంట్లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు.

## పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడు తల్లి. బోనమెత్తిన చిన్నారి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఆషాఢ మాసం సందర్భంగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ లో సీనియర్ జర్నలిస్ట్ ,టీ.డబ్ల్యూ.జె.ఎఫ్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ కూతురు చిన్నారి సుంక సహస్ర గత పది సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆదివారం పోచమ్మ తల్లి బోనం ఎత్తి అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించుకుంది. ఈ సందర్భంగా సుంక సహస్ర పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అని, పట్టణంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడు తల్లి అని ఊరు, వాడలను సల్లంగ సూడు తల్లీ అని ఊరంత చల్లగా, పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి కోరుకుంది. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, వాసవి ,సాయి సత్యక్, శ్యామ్, రమ్య, రుత్విక్ సాయి,అన్విత్ సాయి లు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ ఈరటి మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకిర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం //నల్లగొండ జిల్లా





నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం,మదారి గూడెం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఈరటి మహేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి సుమతి పురోషోత్తం యాదవ్,నెల్లికల్లు మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,శ్రీను,బెడుదూరి వెంకటరెడ్డి,రిక్కల రామకృష్ణారెడ్డి,ఆవుల జనార్ధన్,కొత్త వెంకన్న,రిక్కల అచ్చిరెడ్డి,కర్ణ హరి,రావుల రామాంజి,ఈరటి నరేష్, రమేష్,గణేష్, విష్ణు,కుందారపు రాకేష్, రమేష్,వినయ్,రామకృష్ణ,తుళ్ళ రాజు,శోభన్,ఆవుల చంద్రశేఖర్, షేక్ జహీర్,షరీఫ్,మక్బుల్, ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,నితిన్, రామకృష్ణారెడ్డి,మదారి గూడెం యాదవ్ యూత్ మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి



శీలం స్వామి వలిగొండ జులై 28 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించి వెంటనే మీరిచ్చిన హామీలను అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు శీలం అన్నారు ఆదివారం వలిగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.ఉద్యమకారులను గుర్తించి హామీల నెరవేర్చినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉండడం ఖాయమని ఆయన అన్నారు

## జనాభా ప్రతిపాదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

మాదిగ జేఏసీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్



ప్రజా గొంతుక/చండూరు: తెలంగాణలో జనాభా ప్రాతిపాదికన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మాదిగ జేఏసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఆగస్టు 8,9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014 పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే మాదిగల రిజర్వేషన్లు వంద రోజులలో అమలు చేస్తానన్న బిజెపి కేంద్ర ప్రభుత్వంలోకి వచ్చి ఆ మాటను మరిచి మాదిగలను 10 సంవత్సరాలు వంచించిన తెలిపారు,తిరిగి 2024లో కూడా మాదిగలు బిజెపికి సహకరించి ఎన్నికల్లో ఎంపీలను గెలిపిస్తే రిజర్వేషన్ ఇస్తామని సాక్షాత్తు ప్రధానమంత్రి మాట ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా యావత్ తెలంగాణ మాదిగలు బిజెపి ఎంపీలకు ఓట్లు వేసి ఎనిమిది పార్లమెంట్ సీట్లు ఇవ్వడం జరిగింది.ఈసారైనా మాదిగలను మోసం చేయకుండా పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి తెలంగాణలో మాదిగలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్ల అమలుకై చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఎంపీలను తెలంగాణ రాష్ట్రంలో తిరిగనియ్యమని హెచ్చరించారు.

## లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు.

ప్రజా గొంతుక న్యూస్/ హైదరాబాద్




ఆషాఢం నెలరోజులూ హైదరాబాద్ లో బోనాలు నిర్వహిస్తారు. చివరి ఆదివారం నాడు లాల్ దర్వాజా సింహవాహినికి బోనాలు సమర్పించడంతో ఉత్సవాలు ముగుస్తాయి. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని అప్పట్లో బిజిలీ మహంకాళి అని పిలిచేవారు. హైదరాబాద్ రాజ్యానికి అప్పటి ప్రధానమంత్రి మహ రాజా కిషన్ ప్రసాద్ తొలిసారిగా బోనాలు సమర్పించారు. 1968లో కొందరు భక్తులు కలిసి ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. కంచి కామకోటి పీఠాధిపతుల చేతుల మీదుగా సింహవాహినియైన మహాకాళి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. సింహవాహనంపై అమ్మ ఉన్నందున కాలక్రమేణ బిజిలీ మహాకాళి అనే పేరు సింహవాహిని మహాకాళిగా ప్రసిద్ధి కెక్కింది. హైదరాబాదులోని గోల్కొండ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయాలలో జరిగే బోనాల అనంతరం ఆషాఢంలోని చివరి ఆదివారం నాడు సింహవాహిని బోనాలు చేయడం పరిపాటి. అమ్మవారికి బెల్లంతో చేసిన అన్నం, రోగ నివారిణియైన వేపాకు సమర్పిస్తారు. మూడో శుక్రవారం ఉదయం అభిషేకం, సాయంత్రం విశేష పూజలతో బోనాల ఉత్సవం ప్రారంభమవుతుంది. ఆదివారం ఉత్సవ ఘటాన్ని దగ్గరలో ఉన్న కాశీ విశ్వనాథ దేవాలయం నుండి మేళతాళాలతో తీసుకొచ్చి మహాకాళి ఆలయంలో ఉంచుతారు. ఉత్సవ విగ్రహానికి కూడా పూజలు చేస్తారు. ఆ తర్వాత బోనాలు సమర్పిస్తారు. సోమవారంనాడు అమ్మవారి ఘటాన్ని, ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించి చివరగా మూసీ నదిలో ఘటాన్ని నిమజ్జనం చేస్తారు. తరువాతి ఆదివారం నాడు అభిషేకం, శాంతి కల్యాణం నిర్వహించడంతో ఆషాఢ ఉత్సవాలు ముగుస్తాయి.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో

అంబేద్కర్ కు వినతి పత్రం
వలిగొండ జులై 28 ప్రజా గొంతుక ప్రతినిధి



అసెంబ్లీ సమావేశంలోతెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి సమర్పించారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం పెట్టాలని మీరు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల నాయకులు శీలం స్వామి రాష్ట్ర మహిళా బాకారం లావణ్య.జోగు అంజయ్య మల్లం వెంకటేశం గంధ మల్ల మల్లమ్మ, ఐటి పాముల పుష్ప,సిరిపంగి గణేష్,ఈతప మల్లేశం చంద్రబాబును.,నందనం శీను,పబ్బు, స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ఆర్థిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ)





నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం,మదారి గూడెం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఈరటి మహేష్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి సుమతి పురోషోత్తం యాదవ్,నెల్లికల్లు మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,శ్రీను,బెడుదూరి వెంకటరెడ్డి,రిక్కల రామకృష్ణారెడ్డి,ఆవుల జనార్ధన్,కొత్త వెంకన్న,రిక్కల అచ్చిరెడ్డి,కర్ణ హరి,రావుల రామాంజి, ఈరటి నరేష్, రమేష్, గణేష్, విష్ణు,కుందారపు రాకేష్, రమేష్,వినయ్,రామకృష్ణ,తుళ్ళ రాజు,శోభన్,ఆవుల చంద్రశేఖర్, షేక్ జహీర్,షరీఫ్,మక్బుల్, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానంద రెడ్డి, నితిన్, రామకృష్ణారెడ్డి,మదారి గూడెం యాదవ్ యూత్ మరియు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## 139 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం.మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 139 వ వారం - కార్యక్రమంలో భాగంగా శ్రీనిధి యొక్క జన్మదినోత్సవం పురస్కరించుకుని దేవభక్తుని రామకృష్ణ పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని,ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు,రమణారావు,మర్ల ప్రసాద్, కొమరవరపు రవి,కొంగూరు నర్సింహారావు,దొడ్డ ప్రభుదాస్,తంగేటి సాయి బాబు,సొల్లంగి నాగేశ్వరరావు, కొమారి శ్రీను,కర్ణాటి మధు,పరిశుద్ధం, భద్రం,తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో బోనాల సంబరాలు

ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘ నాయకురాలు లక్ష్మి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- నాగరంలోని బండ్లగూడలో ఆదివారం ఘనంగా బోనాలు సంబరాలు జరగాయి. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘ నాయకురాలు లక్ష్మి మాట్లాడుతూ బోనాల పండుగ యొక్క మూలాలు శివపురాణం నుండి వచ్చాయని వేల సంవత్సరాల క్రితం భరత భూమిలో ప్రజలు కరువు కాటకాలతో అలమటించినప్పుడు, అమ్మలు గన్న అమ్మ దేవిని పూజించి ఆమెను వేడుకొనగా కొన్ని నెలలపాటు ఏకబిగిన వర్షాలు కురిసాయని దానితో కరువు కాటకాలు నశించిపోయాయని అప్పుడు వారు పండించిన పంట నుండి కూరగాయలు పండ్లతో ఆహారం అనగా భోజనం తయారు చేసి అమ్మవారికి నివేదించినట్టుగా శివపురాణం తెలుపుతుందని ఆ వేడుకను వైదికంగా శాఖంబరి ఉత్సవంగాను జానపదంలో బోనాల పండుగగానూ జరుపుకుంటారని అన్నారు. తెలంగాణలో చలి బోనం వేడి బోనం అనే రెండు సందర్భాలు ఉంటాయని వేడి భిజ ఆషాడమాసంలో ఆహారం వేడిగా వండి గ్రామదేవతలకు వడ్డించి బోనాల వేడుక చేసుకుంటారని అదే ఫిబ్రవరి, మార్చి నెలలో చలి భవనముగా చలువ పదార్థాలు సమర్పిస్తారని అన్నారు వేడి భోజనం లేదా బోనాల పండుగ ఇప్పటి వర్షాకాల చల్లటి వాతావరణాన్ని తద్వారా బ్యాక్టీరియా వైరస్ లు రాకుండా వేడి ఆహార పదార్థాల స్వీకరించడం ఆరోగ్యకరమని ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘ నాయకురాలు లక్ష్మి అన్నారు.బోనాల పండుగలో మనము పూజించే దేవత కాళీమాతగాను కాళీమాత స్త్రీ శక్తికి నిదర్శమని దౌర్జన్యాన్ని దుర్మార్గాన్ని చెడును సంహరించే శక్తికి కాళీమాత నిదర్శనం అని అలాంటి కాలిని మహంకాళి అని ఉజ్జయిని మహంకాళి భోజనాలు లేదా బోనాలు మనము జరుపుకుంటామని మహిళలు నైతిక ధైర్యంతో శక్తిసామర్థ్యాలతో సమాజాన్ని ముందుకు నడపాలని అభిలాషించారు. ఉమ్మడి హైదరాబాద్ సంస్థానంలో ఉన్న రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించుకుంటారని ఆషాడమాస భవనాలు భారతదేశంలో వివిధ రాష్ట్రాల్లో నిర్వహించుకుంటారని అన్నారు. అని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రంలో బోనాలు ప్రపంచ ఖ్యాతిని గడిచాయని మన ప్రాంత ప్రజలు స్త్రీ శక్తి యొక్క గొప్పతనాన్ని కీర్తిస్తూ ఈ వేడుక చేసుకుంటారని నారీ శక్తికి స్వరూపమని అన్నారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శనమని ఈ వేడుక తెలంగాణ ప్రజల సాంప్రదాయాలు ప్రకృతికి కాలానికి చాలా దగ్గరగా ఉంటాయని సైన్స్ తో అనుబంధాన్ని కలిగి ఉంటాయని దేవి ప్రకృతికి నిదర్శనం అన్నారు.ఏ పండుగైనా మనల్ని కలిపి ఉంచే విధంగా జాతీయత భావాన్ని సమైక్యత భావాన్ని పెంపొందించాలని కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఆషాడ మాసంలో ప్రకృతిని ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఉద్యోగస్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించండి

గంధ మల్ల. మల్లమ్మ
వలిగొండ జులై 28 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళ మండల అధ్యక్షురాలు గంధ మల్ల. మల్లమ్మ అన్నారు ఆదివారం ఆమె భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ మాట్లాడుతూ అంబేద్కర్ అయ్యా మీరైనా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు మార్చి ఈ అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు ప్రవేశపెట్టాలని అన్నారు

# భక్తులతో పోటెత్తిన గాంధారి మైసమ్మ జాతర

అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ ఆదివారం బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ తల్లి బోనాల జాతర ఆషాఢ మాసం నాలుగవ ఆదివారం ఘనంగా నిర్వహించినారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం ఎమ్మెల్యేవివేక్ మాట్లాడుతూఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత గాంధారి మైసమ్మ తల్లికి బోనం సమర్పించుకోవడం సంతోషంగా ఉంది.రాష్ట్రంలో వర్షాలు భారీగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నాను.అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్పర్సన్ జంగం కల కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారుపేదల.ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుంది.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



మహేశ్వరం నియోజకవర్గము పరిధి ఆర్కే పురం డివిజన్లో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం, ఎన్టీఆర్ నగర్ పేస్ 3 లో జరుగుతున్న బోనాలు ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి .

ప్రజా గొంతుతో ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)

బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రా రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలకడం జరిగినది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డికి వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేసినారు..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన బోనాల సంబరాలు

బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)



ఆషాఢ మాసం బోనాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్పేట్, నాదర్గుల్, అల్మాస్గూడ గ్రామాలలో మరియు వివిధ కాలనీలలో బోనాల ఉత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అమ్మవారి దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదటగా స్వగ్రామంలోని నాదర్గుల్ లో కుటుంబ సమేతంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించారు అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని శిరస్సు వంచి వేడుకున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా కో-కన్వీనర్ నడికుడ యాదగిరి, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శివారెడ్డి, చిత్రం శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, కుంటి భాస్కర్, లోకం, సైదులు, సతీష్ నంద, పవన్ కుమార్, ప్రవీణ్ గౌడ్ బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. అనంతరం భాగ్యనగర్ జిల్లా, మదనపేట్ వాసుల ఆహ్వానం మేరకు పోచమ్మ తల్లిని దర్శనం చేసుకున్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు యాదవ్ , ఈ సందర్భంగా శ్రీరాములుని మాదన్నపేట్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ వారందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా సత్కరించారు.

# ఘనంగా ఆషాఢ మాసం బోనాల వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



లిమధిర మండల పరిధిలో వంగవీడు గ్రామంలోని లోని ఆషాఢ మాసం సందర్భంగా గంగమ్మ దేవాలయంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బోనాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దలు మరియు మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లతోపోతురాజుల నృత్యాలుతోఅమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు, తండా నాయకులు భక్తులకు"బోనాల జాతర" శుభాకాంక్షలు తెలిపారు.

# పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

శ్రీశ్రీశ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు, మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అధికారికంగా పట్టు వస్త్రలా సమర్పణబి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్లోని శ్రీశ్రీశ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క(అనసూయ), మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పించడం జరిగింది... ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# బెస్ట్ టీచర్ అవార్డు పొందిన విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



జిల్లా ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సమీక్ష సమావేశం ఖమ్మం లో జరిగింది.ఈ సమీక్ష సమావేశం లో వైరా లోని విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార సభలో ఉత్తమ టీచర్లుగా ఎంపిక అయిన ఆది శ్రీలక్ష్మి, రాధా లక్ష్మి లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం జయప్రకాష్ మరియు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య రంగంలో పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడుతున్న ప్రైవేట్ టీచర్లకి కృతజ్ఞతలు తెలిపారు..

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు ఎండి ఖలీల్ ను చౌటుప్పల మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఎండి ఖలీల్ ను నియామకం చేశారు. ఖలీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాటర్ ఫిల్టర్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ జులై 28 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం. గోలిగూడెం పులిగిల్ల తుర్కపల్లి గోపరాజుపల్లి వివిధ గ్రామాలలో దివిస్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు

# బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దేప భాస్కర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం బోనాల పండుగ సందర్భంగా మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ %ద%బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ %ద% నాదార్ గూల్ పలు చోట్ల బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి లి మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిదేప భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ధర్మ రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం// త్రిపురారం



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం త్రిపురారం మండలం లోక్యాతండ గ్రామానికి చెందిన ధనావత్ కొండల్ నాయక్ అనే యువకుడికి యాక్సిడెంట్ జరగడం వలన కాలు మరియూ తలకి బలమైన గాయాలయ్యాయి.ఈ విషయం ధర్మ రక్షా ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెల్సుకున్న ధర్మ రక్షా ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూ ఆర్థిక సహాయం అందించడం జరిగంది మరియు త్రిపురారం మండలం రూప్లా తండా గ్రామానికి చెందిన ధనావత్ నాగ నాయక్ అనే యువకుడికి అనారోగ్యం కారణంగా కుడికాలు పూర్తిగా తీసివేయడం జరిగింది. యువకుడి కుటుంబానికి ఒకనెలకు సరిపడా 5000రు విలువగల నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి మేదరి సైదులు, త్రిపురారం మండలం కమిటీ సభ్యులు ధనావత్ గోవింద్ నాయక్, ధనావత్ లచ్చు నాయక్, కోటేష్ నాయక్, కాంతారావు మరియూ గ్రామ యువత పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గా పెరెపల్లి స్వామి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గా చౌటుప్పల పట్టణ కేంద్రానికి చెందిన విద్యానగర్ నివాసి పేరేపల్లి స్వామి గౌడ్ తండ్రి రాములు గౌడ్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం చౌటుప్పల్ డివిజన్ కమిటీ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహాజన్ తెలియజేశారు తేదీ 28/72024 ఆదివారం రోజు నుండి అమలులోకి వస్తుందని తెలియజేజేశారు. ఈ కార్యక్రమంలో బోయ రామచంద్రం ఊదర నరసింహ దొనకొండ కృష్ణ గ్యారసుధాకర్ బద్రి గాలయ్య బోయ లింగస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతల సుదర్శన్ కాటేపల్లి శేఖర్ చీమల శ్రీనివాస్ యాదవ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి సీఎంకు విజ్ఞప్తి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ ఉద్యమకారుల గురించి చర్చించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘ%శీ% అధ్యక్షులు , కొత్త సంపత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో 2001 నుండి 2014 వరకు అనేక పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం 2014 లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమ కారులు ఆర్థికంగా నష్టపోయి ఉద్యమంలో కేసులతో ఇప్పటికి తిరుగుతున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజాపాలన లో దరఖాస్తులు అందజేశామని తెలంగాణ ఉద్యమకారుల వివరాలు సేకరించాలనిఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ప్రకటించాలనిఉద్యమకారులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నూతన సంక్షేమ పథకాలను అమలు చేయాలని పెన్షన్ ప్రకటించాలని గుర్తింపు కార్డులు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రయాణ రాయితీ సౌకర్యం బ్యాంకుల ద్వారా రుణాలను అందించాలని రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఉద్యమకారుల యొక్క సంక్షేమ పథకాలను అమలు పరచడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో ఉద్యమకారుల సంఘం మండల శాఖ అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి, డాక్టర్ అల్లి యాదగిరి, ముదుసు కొమ్మాలు, మెండే కుమారస్వామి, పరకాల బిక్షపతి, బండారి సారయ్య, మెండే నరసయ్య, శాడ అనిత రెడ్డి, శాడా సరితా రెడ్డి, అల్లి ఉమాదేవి, మాదాసు యాకయ్య, కత్తుల సదానందం ,రాచకొండయాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి దయతో సుఖసంతోషాలతో ఉండాలి



చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు సాగర్ రోడ్డు మున్నూరు కాపు ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పెద్దపల్లి పట్టణంలోని ప్రజలందరూ అమ్మవారి దయతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రైతులందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సరేశ్ బాబు మరియు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇది వ్యవస్థల వైఫల్యం.. దిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనపై గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్ అన్నారు. దిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాల పట్ల గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపర్చారు."దిల్లీలోని ఓ భవనం బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. సెంట్రల్ దిల్లీలోని రాజిందర్ నగర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. దిల్లీ పోలీసులు ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, సమన్వయకర్తను అదుపులోకి తీసుకున్నారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో బోనాల సందడి



అంగరంగ వైభవంగా నిర్వహించిన గ్రామ ప్రజలు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జూలై 28 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కోట మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి, తోట్ల మైసమ్మ తల్లి, ఏను చెరువుమైసమ్మ తల్లి, ఇలా గ్రామదేవతలకు భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించుకోవడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో... మాజీ గ్రామ సర్పంచ్ బండారు లావణ్య లింగం ముదిరాజ్, ఎంపీటీసీ కుండే వెంకటేష్,పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్లు మాజీ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు యువకులు నాయకులు రాజకీయాలకు అధికంగా పెద్ద సంఖ్యలో బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏనుగు చెరువు తండా లో బోనాలు సమర్పించుకున్న భక్తులు




ఏనుగు చెరువు తండా పెద్దపులి నాగారం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి ఏనుగు చెరువు తండాలో తండావాసులు అందరూ పెద్ద సంఖ్యలో గ్రామదేవతలకు బోనాలు పెద్ద ఎత్తున సమర్పించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ %�é% మాజీ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# పి ఆర్ టి యు టీ ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గా మోటే సత్తయ్య



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మోటే సత్తయ్య జెడ్ పి హెచ్ ఎస్ తంగడిపల్లి చౌటుప్పల మండల్,యాదాద్రి భువనగిరి జిల్లా పి ఆర్ టి యు టీ ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గా నియామక ఉత్తర్వులు జారీ చేశారు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ జిల్లా అధ్యక్షులు జలిగామ రామ్మోహన్ రావు ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య చేతుల మీదుగా అందజేశారు మోటి సత్తయ్య గత 40 సంవత్సరాలుగా పిఆర్టియు సంఘానికి ఉపాధ్యాయులకు అనేక సేవలు అందజేసినందుకు మండల అధ్యక్షులు గా జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా ఇంకా అనేక స్థాయిలలో వీరు సంఘానికి సేవలు అందించినందుకు వీరి సేవలను గుర్తించి నియామకం చేశారు భువనగిరి జిల్లాలో సంఘ అభివృద్ధికి మీ సేవలు చాలా దోహదపడతాయని తెలిపారు ఈ సందర్భంగా మోటే సత్తయ్య మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను ఉపాధ్యాయులకు విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాల మౌలిక వసతుల కల్పనకు నా వంతు కృషి చేస్తానని ప్రాతినిధ్యం చేసి ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ పదవిలో నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ వి కమలాకర్ రావు ఎమ్మెల్యే కూర రఘోత్తమరెడ్డి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వం పాఠశాలలకు స్కావెంజర్స్ నియమించాలని ఉచిత కరెంటు అందజేయాలని పెండింగ్ బిల్స్ మంజూరు చేయాలని డిఏ బకాయిలు పిఆర్సి విడుదల చేయాలని నియామకం పట్ల నాయకులు రాష్ట్ర నాయకులు బల్ల ఉపేందర్ రావు కరుణాకర్ రెడ్డి సోమరాజు పి సురేందర్ రెడ్డి కేఆర్ మాధవరెడ్డి వి కిషోర్ మేడి యాదయ్య విశ్వనాథం నరసయ్య భాస్కర్ ఉపేందర్ విక్కు రాజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా నరేందర్ రెడ్డి అధ్యక్షులుసీపీల్ పి కృష్ణ సిపిల్ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మంద జంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండలం గొల్లుర్ గ్రామ మాజీ సర్పంచ్ "కీర్తిశేషులు మంద జంగయ్య" ఈరోజు ఉదయం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి లి గొల్లుర్ గ్రామం చేరుకొని లిజంగయ్య కుటుంబ సభ్యులను ప్రరామర్శించి దర్యంగా ఉండాలని చెప్పి.ప్రగాడసానుభూతి తెలియజేశి. నెల రోజుల క్రితం గ్రామం వచ్చినప్పుడు జంగయ్య తో మాట్లాడానని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నానని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధులు,తాజా మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,సబితమ్మ అభిమానులు అయిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ని ప్యాసింజరును పునప్రారంభం చేయండి...



వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుడ్ల ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి :

కాజీపేట నుండి అజ్ని ప్యాసింజరును పునప్రారంభం చేయండి శ్రీనివాస్ గుడ్లజులై 27, 2024 శనివారం, కొత్తగా నియమితులైన కాంగ్రెస్ చంద్రపూర్ ఎంపీ లోక్ సభ మెంబర్ ప్రతిభ దానోర్కర్ కి. కాజీపేట నుండి అజ్ని వరకు వెళ్ళే ప్యాసింజర్. 20. 25 సంవత్సరాల నుండి నడుస్తున్నది. ఈ రైలు ద్వారా తెలంగాణ మరియు మహారాష్ట్రకు రాకపోకలకు మంచి సౌకర్యం కలిగి ఉండేది. ఈ రైలు గత నాలుగు సంవత్సరాలు నుండి కరోనా మహమ్మారి సమయంలో నిలిపివేయబడింది. దీనివల్ల ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు ఇప్పుడు కరోనా వైరస్ తగ్గడం వలన, కాజీపేట నుండి అజ్ని మరియు అజ్ని నుండి కాజీపేటవరకుప్యాసింజర్‌ను వీలైనంత త్వరగా పునప్రారంభించాలని. మీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నపం చేయగలరని మా మనవి.కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు.రోషన్ పచారే మరియు తాలుక గ్రామీణ కాంగ్రెస్ అధ్యక్షుడు.అనిల్ నరులే నాయకత్వంలో, తాలుక వైస్ ప్రెసిడెంట్ రూరల్ కాంగ్రెస్ శ్రీనివాస్ గుడ్ల వినతి పత్రం అందజేయడం ,జరిగినదిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు. రోషన్ పచారే,కాంగ్రెస్ తాలుక గ్రామీణ అధ్యక్షుడు , అనిల్ నరులే,తాలుక వైస్ ప్రెసిడెంట్ రూరల్ కాంగ్

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రశ్మా మాజీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ సూరపు నేని శేషు కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి పేరున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం ఖమ్మం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వర శర్మ ముఖ్య అతిథి లు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మధిర డివిజన్ లోని శ్రీ నిది స్కూల్ కి చెందిన కన్నె పోగు నాగరాజు, వేల్పుల ఉషా, ,శ్రీ భాస్కర స్కూల్, మీన ఓ లు కి చెందిన సాలిక వాసు, పీ . కాటయ్య , సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ కి చెందిన వెంకట నారాయణ,జ్యోతి, అనియమ్మ,జయలక్ష్మి లకు,భరత్ స్కూల్ కు చెందిన షేక్ అజీమ్,తాంద్ర ఉమ ,నారాయణ స్కూల్ నుండి పీ.ఎల్ కోటేశ్వరీ,టాగోర్ స్కూల్ కు చెందిన ఏండీ సలీం,వివేకానంద, బనిగండ్ల పాడు స్కూల్ నుండి రత్న కుమార్ ,ప్రగతి స్కూల్ కు చెందిన కే మాధవి , మడుపల్లి సరస్వతి స్కూల్ నుండి వై శ్రీనివాస్ ,మర్లపాడు సాయి శ్రీ గీత స్కూల్ నుండి కె శ్రీనివాసరావు, దెందుకూర్ శారద స్కూల్ నుండి కె కృష్ణవేణి లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా, అతిదు లచే ఘనంగా సత్కరింప బడ్డారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులను మధిర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంజన్ బాబు, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ ట్రెజరర్ శ్రీ నివాస రావు లు అభినందించారు.

# రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం






## సంస్మరణ సభలో వక్తలు....

**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు**

అట్టడుగు వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి అనేక పోరాటాలు నాయకత్వం వహించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం చాలా ఆదర్శమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు .ఆదివారంనాడు ఖమ్మం నగరంలో ఎస్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన రాయల్ చంద్రశేఖర్ సంస్కరణ సభలో మాట్లాడుతూ చలాకీగా చురుకుగా భౌతిక స్థితిలో ఉన్న చంద్రశేఖర్ అకాల మరణం సమాజానికి తీరని లోటుని అన్నారు.సామాజిక శక్తులకు పురోగమి వాదులకు కమ్యూనిస్టులకు విప్లవాదులకు జీవితం చాలా అమూల్యమైనది విలువైనదని అలాంటి విలువైన జీవితాన్ని చివరివరకు ప్రజలకు అంకితం చేసినవాడు కామ్రేడ్ రాయల్ చంద్రశేఖర్ అని ఆయన కొనియాడరు దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యక విలువలు ధ్వంసం అవుతున్న ఈ సమయంలో చంద్రశేఖర్ లాంటి పోరాట యోధులు అవసరమున ది ఈ సమయంలో చంద్రశేఖర్ మృతి చెందటం విచారకరమని ఆయన అన్నారు .ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎన్ని కష్టానష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడాలే తప్ప క్షణకావేశాలకు గురికావడం అంగీకరించరానిదని ఆయన గుర్తు చేశారు చంద్రశేఖర్ జీవితాంతం పేద రైతులు గిరిజనులు ఆదివాసీల కోసం అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని లక్షలాది ఎకరాలా పోడు భూముల పోరాటానికి నాయకత్వహించిన మహనీయుడని కొనియాడారు. రాయల్ చంద్రశేఖర్ మంచి మృగ్యసభవి విశాల హృదయం కలవాలని జీవితాంతం సిద్ధాంతానికి ఆచరణకు కట్టుబడి క్రమశిక్షణతో జీవితాన్నే లో నిలబడ్డారని. అతివాద మితవాద అవకాశావాదాలకు తావివ్వకుండా ప్రజా పంథ మార్గంలో దృఢంగా నిలబడిన మంచి కమ్యూనిస్టుని ఆయన అన్నారు. అయనది ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఎనో అటుపోట్ల మధ్య సిద్ధంత వైరుద్యాల మధ్య రాటు తేలిన మనిషే అతడు. ఎనో నిర్భంధాలను బెదిరింపులనూ, ఎన్ కౌటర్లనూ, జైళ్ళనూ దిక్కరించి ఉద్యమ జెండాను తమ భుజన మోసినదూ, చంద్రశేఖర్ ఉద్యమ బాట నర్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్య సాగింది. ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిచాడు. . అచరణియమైనది. అనుసరణియమైనది. పార్టీకి కట్టుబడి, నిబద్దతగా పనిచేయడం అమోఘమైనది. రాజకీయంగా, సిదంతాపరంగా సరైన ప్రజాపంథా కోసం నిలబడ తిరు అచరణిఎమైనది. యాభై ఏళ్ళపాటు ఎన్నో అటుపోట్లనూ, దాడులనూ, విమర్శలనూ, వేధింపులనూ, ఎదుర్కొని, తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్..రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారువ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లు చంద్రశేఖర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ప్రసంగిస్తూ ప్రజల తరపున పోరాడిన చంద్రశేఖర్ ధన్యడు ఆయన ఆశయ బాటను ఆయన మిత్రులుగా సహచరులుగా అందరూ ముందుకు తీసుకెళ్ళు ఎందుకు సహకరించాలని మంచి సమాజాన్ని ఆశించటం నిజమైన నివాళి అని వారన్నారు ప్రజల కోసం పనిచేస్తున్న ధర్నాజీ చంద్రశేఖర్కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు అనంతరం మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచందర్ కె రంగయ్య అరుణోదయ సంస్కృతి సమైక్య నాయకురాలు విమల న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర నాయకులు పోలారి, ధర్మాల సురేష్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్రన్న గుమ్మడి నరసయ్య చంద్ర ఆరుణ ప్రభాకర్ వి కృష్ణ సిఎల్సి రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్ శ్రీమన్నారాయణ గోకినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగిస్తూ నివాళులర్పించారు.

ఈ సభకు జాతీయ కార్యవర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ అన్వేష్ గుర్రం అచ్చయ్య, వి మనోహర్ రాజు, ఆవుల వెంకటేశ్వర్లు, ముద్ద బిక్షం, కల్పన ,నాయని రాజు,జి రామయ్య,సివై పుల్లయ్య, ఆవుల అశోక్, బందెల వెంకయ్య,శివలింగ, అర్జునరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, శిరోమణి, ఝాన్సీ, మంగతాయి తదితరులు పాల్గొన్నారు. అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు విమలక్క, బిచ్చ కృష్ణ సౌజన్య గద్ద లక్ష్మణ్, విజయ తదితరులు పాడిన పాటలు ప్రజలను అలరింప చేశాయి.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నిరంజన్ రెడ్డి



గోపాల్ పేట:- మండలం లోని పోలికే పాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఎస్.ఓ జన్నుంపల్లి గోపాల్ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతుడి కుమారుడు నమస్తే తెలంగాణ రిపోర్టర్ రాధాకృష్ణా రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు, తిరుపతిరెడ్డి, తిరుపతి యాదవ్, రాజేష్ గౌడ్, వర్నెరాజు, లంబాడి మన్యం, చిట్యాల రాము, రాములు, మల్లయ్య తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి గా చీమకండ్ల శ్రీను



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు చీమకండ్ల శ్రీనివాస్ ను చౌటుప్పల మండల ఉద్యమకారుల ఫోరం కార్యదర్శిగా నియమించడం జరిగినది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ చీమకండ్ల శ్రీనివాస్ ను నియామకం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని,తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శిగా నన్ను నియమించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నైజాం ను తరిమి కొట్టిన చాకలి ఐలమ్మ కు వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

అసెంబ్లీ.సమావేశంలోతెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ విముక్తి కోసం నైజాం ను ఎదిరించిన చాకలి ఐలమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం పెట్టాలని మీరు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించాలని ఆయన అన్నా ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల ప్రదాన కార్యదర్శి ఎం ఖలిల్ కోశాదికారి చీమకండ్ల శ్రీను, కోయిగూర బాబు,జుపేల్లి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కేటాయించిన నివాస స్థలంలో డంపింగ్ యార్డ్..



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జమ్మికుంట ఆటోనగర్ సమీపంలో సర్వే నంబర్ 275, 76, 77, 78 లో 2006 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 300 నిరుపేద కుటుంబాలకు నివాస స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. ఈ స్థలాలలో కొంతమంది ఆర్థిక స్తోమత కలిగిన వారు నిర్మాణాలు చేపట్టారు. స్తోమత లేని వారు జమ్మికుంటలో కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ నిర్మాణంలో భాగంగా నిరుపేదలకు పంపిణీ చేసిన నివేషణ స్థలాలను ఆక్రమించి ఆ స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించి చెత్తను పారబోస్తున్నారు. విషయం తెలుసుకున్న సదరు బాధితులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఎవరూ పట్టించుకోకపోగా, చీదరింపులకు గురయ్యామని తెలిపారు. ఈ సందర్భంగా నివాస స్థలాలు కోల్పోయిన పలువురు బాధితులు మాట్లాడుతూ 2006లో నిరుపేదలకు కేటాయించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. నేడు మళ్లీ నిరుపేదల సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాబట్టి మాపై దయతలచి ఇక్కడినుండి డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, మా నివాస స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని లేనియెడల ఇక్కడే మేము టెంటు వేసుకొని నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో, నాగిశెట్టి వెంకటేశ్వర్లు, చిట్టి పెద్దులు, సమ్మయ్య, శంకర్, అనిల్, గూడపు రమ, రాజలక్ష్మి, కనకం సరోజన, మల్లీశ్వరి, చిట్యాల విజయలక్ష్మి, ఇల్లందుల శారద, తదితరులు పాల్గొన్నారు.



## శివాలయం నిర్మాణానికి లక్ష వేలు విరాళం



ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలి
బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ సతీమణి శిల్పా శ్రీ

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం గుడి నిర్మాణానికి కుల్కచర్ల మండల దళిత సంఘాల అధ్యక్షులు, పరిగి బ్లాక్ బి అధ్యక్షులు,కర్రె భరత్ కుమార్,సతీమణి శిల్పా శ్రీ దంపతులు దేవాలయ కార్యనిర్వాహకులకు 1,00,000 రూపాయలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి గ్రామంలోని పెద్దలు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ నా వంతు సహకారాలు అందిస్థానని అన్నారు.గతంలో కూడా ప్యాటగడ్డ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మానికి కూడా విరాళం అందించడం జరిగిందని తెలిపారు.ఈ గ్రామంలోని గుడి పునర్నిర్మాణానికి నా వంతు సహకారాలు ఇకముందు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు సుంకరి వినోద్, చంద్రకాంత్,ఉడికే ప్రకాష్,రవి కుమార్,శంకర్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## కీర్తిశేషులు తుమ్మల నరసయ్య విగ్రహ ఆవిష్కరణ



ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ మండలంలోని నరసయ్య గూడెం లో కీర్తిశేషులు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నరసయ్య ఇటీవలన మృతి చెందడం పట్ల ఆదివారం విగ్రహ ఆవిష్కరణ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుమ్మల నరసయ్య లాంటి రాజకీయ నాయకులు చాలా తక్కువగా ఉంటారని తుమ్మల నరసయ్య చేసిన సేవలను ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గర్ల్స్ హాస్టల్ నందు వాచ్ వుమన్ కొరకు దరఖాస్తు....

విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ లో టీఎస్ఎంఎస్ ఓదెల గర్ల్స్ హాస్టల్ గర్ల్స్ హాస్టల్ నందు వాచ్ వుమన్ చౌఖిధర్ పోస్టుకు గాను పూర్తిస్థాయిలో దరఖాస్తులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను జులై 29నుండి ఆగస్టు 03 వరకు స్వీకరించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు.ఇట్టి పోస్టులకు ఓదెల మండలంలో నివసిస్తున్న పదవ 10వ. తరగతి ఉత్తీర్ణత పొంది, 18 సంవత్సరాలు నిండిన మహిళ అభ్యర్థులు ఓసి - డబ్ల్యూ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.మహిళా అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ఫారం తో పాటుగా ఆధార్ కులము, నివాసము ధ్రువీకరణ పత్రాలతో పాటుగా పదవ తరగతి 10వ.తరగతి పాస్ ఉత్తీర్ణత సర్టిఫికెట్ మరియు స్టడీ.కండక్ట్ సర్టిఫికెట్స్ జత చేసి కేజీబీవీ ఓదెల స్పెషల్ ఆఫీసర్ కి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 లోగా దరఖాస్తులు సమర్పించాలని తెలియజేశారు.వాచ్ వుమన్ పోస్ట్ కు గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీ నుండి ట్రైనింగ్ పొందిన అనుభవం గలవారు అయి ఉండాలిఅని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## హాజరైన ఈటెల రాజేందర్ .....

మనోహరాబాద్ 28జూలై(ప్రజా గొంతుక)



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవతలైన పోచమ్మ,గండి మైసమ్మ,దుర్గమ్మ,నల్ల పోచమ్మ దేవతలకు ఆదివారం బండ్లు బోనాలతో మొక్కులను చెల్లించుకున్నారు.గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒక్క బోనం చొప్పున ఎత్తుకొని మహిళలు ఒక్క చోట కలసి అందరు తమతమ బోనాలను డప్పుచప్పుళ్ళతో,పోతరాజుల విన్యాసాల నడుమ గ్రామంలోని ప్రధాన వీదుల గుండా ఊరేగించి గ్రామదేవతలకు బోనాలు,ప్రత్యేకంగా తయారుచేసిన నైవేద్యాన్ని సమర్పించారు.గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో,ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని,వర్షాలు సంవృద్ధిగా కురవాలని,పంటలు పండాలని అమ్మవార్లకు మొక్కుకున్నారు.బోనాల పండుగకు విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఆలయ పూజారి పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం శాలువాలతో వారిని గ్రామ మాజీ సర్పంచ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు.

## యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటాము



ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం అందజేస్తాము

టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాస రావు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటామని టి యు డబ్ల్యూ జె ఐ జె యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఇటీవల మరణించిన జర్నలిస్టు సందీప్ ఇంటికి ఆదివారం వెళ్ళి సందీప్ కుటుంబ సభ్యులను మీడియా ప్రతినిధులతో కలిసి సందీప్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి పరామర్శించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు సందీప్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందని అన్నారు. సూర్యాపేట లో అందరితో కలసిమెలసి పనిచేస్తున్న సమయంలో సందీప్ మరణించడం సహచర జర్నలిస్టులకు చాలా భాధను కలిగించిందని అన్నారు. సందీప్ సతీమణి, పిల్లలకు ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం అందిస్తామని, రాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి లను కలిసి సందీప్ కుటుంబ పరిస్థితి పై వివరిస్తానని అన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని తప్పకుండా సందీప్ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, గన్నోజు జనార్ధన చారి, కార్యదర్శి ఎబిన్ మల్లేష్, ఉయ్యాల నర్సయ్య, హెచ్ ఎం టీ వీ నాగరాజు,తల్లాడ చందన్, ఆంధ్రజ్యోతి నాగరాజు, కొండ్లె కృష్ణ య్య, రామకృష్ణ, రామచంద్ర రాజు, జహీర్, తండు వెంకటేష్, పాషా, ప్రవీణ్, కాటంగౌడ్, శంకర్, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత..



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జమ్మికుంట గౌడ కులస్తులు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.వృత్తి రీత్యా తాడిచెట్లు ఎక్కి జీవనం సాగించే గౌడ కులస్తులు నిత్యం ప్రమాదాలు జరగడం కొంత బాధ కలిగిస్తుందని,ఇటీవల జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో మాచర్ల నాగేశ్వర్ గౌడ్ మృతి తీవ్ర బాధను కలిగించిందని,వారికి అండగా నిలవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు.ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ్ గౌడ్,వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మోటాపోతుల దేవేందర్ గౌడ్,వీరస్వామి గౌడ్,సాంబయ్య గౌడ్,ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి ఏ పి జిల్లా అధ్యక్షులు ముత్యంరాజు కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి నీ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు, కే అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు టి పుల్లంరాజు లు ఘనంగా సన్మానించారు. శని, ఆదివారం లలో ఖమ్మం పట్టణం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కమిటీ సమావేశం, జాతీయ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం నకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 200మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ కి అధ్యక్షులు గా ఎన్నికైన రంగు ముత్యంరాజు గురుస్వామిని మెమెంటో తో సన్మించారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి లు బెల్లం హరిప్రసాద్, బేతి తీర్మల్ రావు, సిరిశెట్టి రాజేష్ గౌడ్ ,, రాచర్ల రమేష్, బలంజనేయులు, అది మోహన్ రెడ్డి,కర్కా సిద్దు, భాస్కరచారి, వంకాయలపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముత్యంరాజు గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప ధర్మాప్రచార సభ ద్వారా సూర్యాపేట జిల్లా లో భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో మెడికల్ క్యాంపులు, పారిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ ఇతర సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రోజు గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన చల్లూరి రమేష్ కుటుంబానికి 50 కేజీల బియ్యం,కొప్పూరు గ్రామంలో ఇటీవల మరణించిన కొండూరు శివలింగ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గా ఉంటూ మండలంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ సేవలను మండల వ్యాప్తంగా పలువురు కొనియాడు తున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా, ఊస కోయిల ప్రకాష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గుల్ల పూర్ణచందర్, సట్ల మధు బొల్లంపల్లి కాంతారావు, హరికృష్ణ,చిలుక ప్రమోద్, అంబాల భాస్కర్, సీతంపేట భాస్కర్, కొయ్యడ జనార్ధన్, మండ సమ్మయ్య, పరకాల కొమురయ్య, గట్టు ప్రభాకర్, మండ కరం చంద్, ఆడెపు వెంకటయ్య, తాళ్లపల్లి కొమురయ్య, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, గడిపే మొగిలి, సుంచు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఆవరణలో చెట్లను నాటిన,,సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్..



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున 2000, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, తో కలిసి సొసైటీ ఆవరణలో మొక్కలు నాటిన జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి, డి సి ఓ రామాంజనేయ స్వామి హాజరయ్యారు, వీరితోపాటు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, ఆడిటర్, సొసైటీ సిబ్బంది, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా జానిమీయా



ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డా షేక్ జానిమీయా కి వరుసగా మూడో సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనారు.ఆదివారం రెవిన్యూ,గృహానిర్మాణ,సమాచార,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా సన్మానం పొంది ఉత్తమ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,పెద్దలు,విద్యార్థులు,బందు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో మ్యాతర్ బోనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మ్యాథర్ బోనం తీసిన తర్వాతనే అన్ని బోనాలు గ్రామదేవతలకు సమర్పించడం ఆనవైతిగా వస్తుంది ఎన్నో ఏళ్ళు గడిచిపోతున్నప్పటికీ ఇప్పటికీ పెద్దపులి నాగారం గ్రామంలో పెద్దలు పాటించినట్టుగానే ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉన్నారు ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ గ్రామ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ మంచేపాండు యాదవ్, నందు పల్లి రాజు డైరెక్టర్ మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది మరియు బోనాల సందడిలో సాయి రెడ్డి, మరియు శ్రీపాల్ రెడ్డి, శరత్ రెడ్డి, పవన్ రెడ్డి, మహేందర్ బాబు, యువకులు చిన్నారులు ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కొత్త సాంకేతిక పద్ధతి

ఈ -స్టోర్ విధాన్నాన్ని ప్రవేశపెట్టాం...
సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరీ సుదర్శన్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో వినియోగదారులకు త్వరితగతిన సేవలనందించాడనికి కొత్త సాంకేతిక పద్ధతులని అవలంభిస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరీ సుదర్శన్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ -స్టోర్ విధాన్నాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు సంబంధిత సెక్షన్ ఏ.ఇ., మొదటగా ఒక పనికి కావాల్సిన మెటీరియల్స్ స్టాక్ ఉందో లేదో సాప్ ఏస్.ఎ.పి సాఫ్ట్ వేర్ లో ఆన్ లైన్ లో చూసుకొని ఆ మెటీరియల్స్ ను రిజర్వు చేసుకుంటారు. రిజర్వు చేసుకున్న మెటీరియల్స్ తాలూకు సమాచారం ఎస్.ఎ.పి వర్క్ ఫ్లో ద్వారా సంబంధిత ఎ.డి.ఇ కి, తర్వాత స్టోర్స్ కి వర్క్ ఫ్లో ద్వారా ఆన్ లైన్ లో వెళుతుంది.మెటీరియల్స్ తీసుకొనే అధికారికి, ఏ రోజు మెటీరియల్స్ తీసుకోవడానికి రావాలో ఆ తేదీనీ, సమయాన్నీ ఎస్ఎంఎస్ రూపంలో, మరియు ఎస్.ఎ.పి మెయిల్ రూపంలో తెలియజేయబడుతుంది. తెలియజేసిన తేదీ మరియు సమయానికి స్టోర్ కి వెళ్లి మెటీరియల్ ను తీసుకొని పనులు ప్రారంభిస్తారని తెలిపారు. దీనిలో పేపర్ ప్రస్తావన ఉండదని , మొత్తం ఆన్ లైన్ లో జరుగుతుందని, అందువల్ల చాలా సమయం ఆదా అవుతుందని,త్వరిత గతిన పనులు పూర్తి అవుతాయని వివరించారు వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి అవుతాయని అన్నారు. ఆన్ లైన్ ప్రవేశపెట్టకముందు కావాల్సిన మెటీరియల్ లిస్ట్ ను ప్రింట్ తీసుకొని, సంతకాలు తీసుకొని,ఆ పేపర్ సంబంధిత అధికారికి అందచేసి సామాగ్రిని తీసుకోవలసి ఉండేది అని,ఈ సమస్యలను ఆధిగమిచడానికే ఈ - స్టోర్ విధాన్నాన్ని సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆ దేశాల మేరకు ఎస్.ఎ.పి. టీం వారు చేసారని తెలిపారు.పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖకు,వినియోగదారులకు ఎంతో మేలు చేకురుతుందని చెప్పారు. అలాగే ఒక పనికి సంబంధించిన మెటీరియల్ ఏమైనా మిగిలి ఉంటె వేరే పనికి పేపర్ ట్రాన్సా క్షన్ ద్వారా మార్చుకొనే వెసులుబాటు మొత్తం కూడా ఆన్ లైన్ లోనే చేశామని తెలిపారు,ఈ పద్ధతి వలన కూడా ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు సాంకేతిక విధానాన్ని అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా 24 గంటల అందిస్తున్నామని ఎస్ఈ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలు కాపాడి బడిఈడు పిల్లలను చేర్చాలి



పౌరస్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్,మంగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట, ప్రభుత్వ పాఠశాలలను కాపాడి, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్, మంగ అన్నారు. జిల్లా లో తెలంగాణ పౌర స్పందన వేదిక డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సిద్ధార్థ పాఠశాలలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆమె హాజరై మాట్లాడారు "ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాలని, విద్య, వైద్యం, ప్రజలందరికీ ప్రభుత్వమే అందించాలఅని నినాదం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, వాచ్మెన్ అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, వివిధ రకాల పోస్టులను భర్తీ చేయాలి. ఏరియా హాస్పిటల్ లో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా అధికారులు, వైద్యాధికారులు స్పందించాలి. హాస్టల్స్ లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరైన మెనూ ప్రకారం ఇవ్వాలని, ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను పెంచాలని" అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్. ధనమూర్తి, సూర్యాపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జే. నరసింహారావు, ఆర్. కృపాకర్, త్రివేణి మేడం, త్రివేణి స్వరూప, గోపాలకృష్ణ, వెంకటరెడ్డి, జానయ్య, వరలక్ష్మి, వర భవాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు-బుక్క వేణుగోపాల్
ప్రజా గొంతుక /జులై 28/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఓల్డ్ సిటీ శ్రీ లాల్ దర్వాడ్ శ్రీ మహంకాళి అమ్మవారిని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో కలిసి దర్శించుకొని అమ్మ వారికీ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్కుమార్ మాట్లాడుతూ..సాంప్రదాయ,సంస్కృతి పండుగలకు పెట్టింది పేరు తెలంగాణ రాష్ట్రమని,ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి బోనాల సమర్పించి ఘనంగా జరుపుకోవాలని కోరారు.తెలంగాణ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు,చల్లని చూపు ఉండాలని కోరారు. గ్రామాలు పట్టణాలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతన్నలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం బిజెపి నాయకులు పొన్న వెంకటరమణ, సగృహంలో ఏర్పాటు చేసిన బొజనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ప్రజలు అధికారులకు సహకరించాలి.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 28: శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు, అధి కారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వల్ల, ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి హై లెవెల్ కు పెరుగుతూ తగ్గుతున్నదని అన్నారు. జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ,శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరా వాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, అదేవిధంగా మంగపేట మండలం బ్రహ్మణ పల్లి గ్రామ పంచాయతి, పేరకులకుంట హ్యాబిటేషన్, పాంద్ర వెంకటరమణ, భర్త మల్లేశం, గృహము శిధిలావస్థ లో ఉన్న విషయం గ్రహించి, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి ముందస్తుగా ఇంట్లో ఉన్న వారిని, ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రిని తేది.25/07/2024 న సంబంధిత బంధువుల ఇంటి కి తరలించడం జరిగిన దని, తేది 27.07.2024న అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆ ఇంటి గోడ కూలీ పోయినదని అధికారుల సూచనల ప్రకారం ముంద స్తుగా, ఇంటి నుండి తరలి వచ్చినందున ఎటువంటి ప్రాణ నష్టం గాని, ఆస్తి నష్టం గాని జరగలేదని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారు లను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## నాగిరెడ్డిపల్లి గ్రామంలో చిన్నారుల సైతం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు

నాగిరెడ్డిపల్లి గ్రామంలో చిన్నారులు మరియు మహిళ భక్తులు పాల్గొన్నారు
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 (చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువకులు నాయకులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం



జర్నలిస్టులు నిత్య విద్యార్థులు త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు
ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి
ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:

జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి,కోశాధికారి ఓరుగంటి సంతోష్ ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు.జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు.అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు.జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేమిడి ఉపేందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి, ఇంగె మాధవరావు,సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశురాములు,బొల్లు ఎల్లారెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్,వంగ శ్రీకాంత్ రెడ్డి,కాసాని ఉపేందర్, ఉల్లెంగుల మణికుమార్,లక్ష్మణ్ కుమార్,సందెన రమేష్,బండి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలంచి నరేందర్,రానా ప్రతాప్ ,శ్రీకాంత్ గౌడ్ పబ్బా వేణు,బిట్ల మధు,తౌటి గణేష్,సద్దనపు ఉపేందర్, భాస్కర్ ,తిప్పారపు ఉపేందర్,జైపాల్ రెడ్డి,మణి,ఆశిష్ కుమార్,గుడికందుల కృష్ణ,ఎజాజ్, సాగర్,మంగ శంకర్,సుప్రీం, పవన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మండల కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా పోరెడ్డి మల్లారెడ్డి



లింగాలఘణపురం/ప్రజా గొంతుక న్యూస్

ఆదివారం రఘునాథ పల్లి జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో జిల్లా ఓలింప్ అసోసియేషన్ అధ్యక్షులు కైలాష్ యాదయ్య, అబ్సర్వర్ పి,తెలంగాణ కబడ్డి అసోసియేషన్ మెంబర్ యాదయ్య, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాని,స్టేట్ కబడ్డీ సెక్రటరీ తోటకూరి గట్టయ్యలింగాలఘనపూర్ మండల కబడ్డీ అసోషియేషన్ ప్రెసిడెంట్ గా,జిల్లా ఉపాధ్యక్షులు గా పోరెడ్డి మల్లారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.అదే విధంగా మండల సెక్రటరీ గా బంద్రు శ్రీకాంత్ ని, జిల్లా కార్యనిర్వాహ కమిటీ సెక్రటరీ గా తాటిపాముల రమేష్ గౌడ్ ని,మండల ఉపాధ్యక్షులు గా ఏలే శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## లయన్స్ క్లబ్ కేంద్రాన్ని సందర్శించిన దబ్బటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ ఆదివారం సందర్శించారు అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ వారు మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటుచేసిన కంటి చూపు పరీక్ష కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.ఎలాంటి ఓపి ఫీజు లేకుండా చూడడం ఎంతమంది పేద ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.చౌటుప్పల్ పట్టణ ప్రజలుచుట్టుపక్కల,గ్రామప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్త భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్నిసేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి ,ట్రస్ట్ మెంబర్ అతహర్ పాష ,శ్రీనివాస్ , పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు

# తుఫాను లేదా అధిక వర్షాలకు ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు...

ఆమనగంటి శ్రీనివాస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్
భీమిశెట్టి భాస్కరరావు, ఉద్యాన శాస్త్రవేత్త
కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా, పెద్దపల్లి జిల్లా
ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి





నిలువ ఉన్న అదనపు నీటిని బయటకు పంపివేయాలి. మొక్కలు సమృద్ధిగా పెరగడానికి పోషకాల మోతాదుని పెంచాలి. వ్యాధికారక శిలీంద్రాలను మరియు చీడపీడలను నివారించడానికి తగిన చర్యలు చేపట్టాలి. లేత తోటల్లో చనిపోయిన మొక్కలను తిరిగి నాటుకోవాలి.నేలను వెంటనే సాగు చేసినట్లయితే అధికంగా ఉన్న తేమ త్వరగా ఆరుతుంది.పడిపోయిన చెట్ల వేరు వ్యవస్థ బాగున్నట్లయితే చెట్లను లేపి మొదల వద్దకు మట్టి ఎగదోయాలి.మామిడిజిలేత తోటలలో వాలిపోయిన మొక్కలను సరిచేసి, మట్టిని ఎగదోసి, కర్రతో ఊతమివ్వాలి తరువాత 19:19:19 (నీటిలో కరిగే పాలిఫీడ్) ఎరువును 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే మొక్క చుట్టు 3 గ్రాములు లీటర్ నీటికి కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపిన మందు ద్రావణాన్ని వేళ్లలో ఇంకెలా పొయ్యాలి.గాలులకు విరిగిపోయిన చెట్ల కొమ్మలను కత్తిరించిన చివర్లకు కాపర్ ఆక్సి క్లోరైడ్ పేస్టులా చేసి పూయాలి లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.వేళ్ళతో సహా చెట్లు పడిపోయినట్లయితే పూర్తిగా తీసివేయాలి. ఐదు సంవత్సరాల లోపల ఉన్న చెట్లను తోటల యొక్క పరిస్థితిని బట్టి తిరిగి నాటుకోవాలి లేదా మొదలు చుట్టూ మట్టిని ఎగదోసి మొక్క కదలకుండా ఊతం ఇవ్వాలి.ఒక మోతాదు ఎరువులను అనగా 550 గ్రాముల యూరియా, 1500 గ్రాముల సింగిల్ సూపర్ పాస్ఫేట్ మరియు 400 గ్రాముల మూరేట్ పొటాష్ ను ఐదు సంవత్సరాల వయసున్న తోటలకు అదనంగా ఇవ్వాలి. అదేవిధంగా వయసును బట్టి మోతాదును మార్చి ఇవ్వాలి.మామిడిలో తెగుళ్ల ఉధృతిని తగ్గించడానికి కార్బన్డజం మందును 1 గ్రాము లీటర్ నీట్ కలిపి పిచికారి చేసుకోవాలి.పురుగుల తాకిడిని నివారించుటకు ఇమిడా క్లోఫిడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 2 మిల్లీలీటర్లు లేదా పాస్పోమిడాన్ 2 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ఒక శాతం 13-0-45 (నీటిలో కరిగే ఎరువు మల్టీ-కే) మరియు 20% బోరాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.ఆంత్రక్నోస్ ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బన్డిజం 1 గ్రాము లీటర్ నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి.కూరగాయలుజిపడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలి. మొక్కలకు సరిపోయినంత ఆకులు, కొమ్మలతో ఉన్నట్లయితే 0.3 శాతము 13-0-45 (నీటిలో కరిగే ఎరువు మల్టీ-కే) లేదా 2 శాతం యూరియా ద్రావణాన్ని రెండు మూడుసార్లు మొక్క తడిచేట్లుగా వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలి. కూరగాయ పంటలు కొత్తగా విత్తిన లేదా నాటినట్లయితే వాటిని తీసి వేసి మరల నాటుకోవాలి.మిరపజిపడిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు దగ్గర మట్టిని ఎగదోయాలి.నారు కుళ్ళు తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును నీటిలో కలిపి నారుమడి మొత్తం తడిచేలా చేయాలి.ఈ సమయంలో వేరు కుళ్ళు తెగులు వచ్చే అవకాశం ఉంది కావున కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్డిజం 2 గ్రాములు లీటర్ నీటి కలుపుకొని మొక్కల మొదలలో వేరు భాగం తడిచేట్టు పోయాలి.లిమొక్కలు సరిపోయినంత ఆకులు, కొమ్మలతో ఉన్నట్లయితే 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలి.పసుపుజినీరు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దుంప కుళ్ళు ఎక్కువ ఉంటుంది. ఇందుకుగాను లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలుపుకొని ఆ మందును దుంప కుళ్ళు తెగులు సోకిన మొక్కల మొదలు తడిచేటట్లు పోయాలి. దుంప కుళ్ళు నివారణకు ఎకరానికి 200 కిలోల వేపచెక్క వేయాలి.ముంపుకు గురైన పొలాల్లో నత్రజని, ఇనుప దాతు లోపం వస్తాయి కాబట్టి ఎకరాకు 30 కిలోల యూరియా 15 కిలోల మూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేయాలి ఇనుపదాతు లోప నివారణకు 5 గ్రాముల అన్నబేది ం1 గ్రాము నిమ్మ ఉప్పు లీటర్ నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.ఆకు మచ్చ తెగుళ్లు ఆశిస్తాయి కాబట్టి లీటర్ నీటికి 1మిల్లీలీటరు ప్రాఫికోనజోల్ మందును 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.పూల తోటలుమొక్కలపై 2 శాతం యూరియా లేదా 1 శాతం 13-0-45 (నీటిలో కరిగే ఎరువు మల్టీ-కే)ను రెండు మూడు సార్లు పిచికారి చేయాలి.ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1 మిల్లీలీటరు లీటర్ నీటి కలిపి వారం రోజులు వ్యవధిలో 1-2 పర్యాయాలు పిచికారి చేయాలి.కోతకు సిద్ధంగా ఉన్న పువ్వులను వీలైనంత త్వరగా కోసుకోవాలి. పువ్వులను కోసిన తర్వాత మార్కెట్కుకు పంపేలోపు వాటిని తాత్కాలికంగా బాగా గాలి, వెలుతురు వచ్చే ప్రదేశంలో నిలువ చేయాలి.వీలైనంత త్వరగా పువ్వులను మార్కెట్కు పంపాలి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గేట్లు తెరవడానికి మీరు పోటుగాళ్లా..?

కాంగ్రెస్ జిల్లా నేత అంతటి మల్లేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- కాళేశ్వరం ప్రాజెక్టు గేట్లను ఆగస్టు రెండు నాటికి తెరకపోతే తాము తెరుస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఇచ్చిన అల్టిమేటం ఇవ్వడంపై కాంగ్రెస్ జిల్లా నేత అంతటి మల్లేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గేట్లు తెరవడానికి మీరు పోటుగాళ్లా, కెటిఆర్ యువరాజు కాదు..ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరని పొన్నం ఘాటుగా జవాబిచ్చారు. పంప్ హౌస్ ఆన్ చేసి గేట్లు తెరుస్తమనడానికి మీరేమన్నా పోటుగాళ్లా, ఏం చేయాలో మాకు తెలుసునని ఆయన అన్నారు. అదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజ్ కట్టకపోవడం వల్ల, కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్రానికి భారీ నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. విహార యాత్రకు వెళ్లినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు బీఆరెస్ ఎమ్మెల్యేల బృందం వెళ్లిందని విమర్శించారు. బిఆరెస్ నేతలు కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకొని ముక్కు నేలకు రాయాలని అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరినందునే నీతి అయోగ్ సమావేశాన్ని బహిష్కరించాంకేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగినందున నిరసన వ్యక్తం చేసేందుకే నీతి అయోగ్ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి బహిష్కరించారని అన్నారు. గతంలో కారణం లేకుండానే కెసిఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదని విమర్శించారు. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్కు ఏం తెచ్చారని ప్రశ్నించారు.టూరిజం మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి రాష్ట్రానికి చేసిందేమి లేదని, హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్లు కేంద్ర మంత్రులు అయినా రాష్ట్రానికి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కిషన్రెడ్డి, బండి సంజయ్లకు కేంద్ర మంత్రులుగా కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. కేంద్రం నుండి హైదరాబాద్ కి ఏం తెస్తారో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్ల నిధులు ఇచ్చినందుకా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని బీజేపీ శ్రేణులపై కాంగ్రెస్ జిల్లా నేత అంతటి మల్లేష్ మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రిపరేషన్కు ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని, అయినా సహకారం దక్కలేదన్నారు.

నిధుల సాధనకు కేంద్రం వద్దకు కిషన్రెడ్డి అఖిల పక్షాన్ని తీసుకెళతామంటే తమ ప్రభుత్వం సిద్ధమని తెలిపారు. ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు బడ్జెట్ సవరణల ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి, తెలంగాణ అభివృద్ధికి నిధులు తెచ్చి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఎస్ఆర్డిపి, ఎస్ఎన్డీపీ ద్వారా రోడ్ల నిర్మాణాలు, నాళాల పునరుద్ధరణ చేపట్టడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాగు నీటికి అమృత్ పథకం కింద నిధులు కేటాయించాలని తెలిపారు. విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లకు ఇబ్బంది లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని అన్నారు. బడ్జెట్ లోని ప్రతి అంశం కేటాయింపులో బీసీలకు భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు అన్యాయం జరగనిచ్చే పరిస్థితి లేదని కాంగ్రెస్ జిల్లా నేత అంతటి మల్లేష్ తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు న్యాయం జరగాలని ముఖ్యమంత్రి, మంత్రి వర్గం భావిస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా బలహీన వర్గాల రిజర్వేషన్లకు సంబంధించి ఓటర్ల జాబితా రావాల్సి ఉందని అన్నారు. బీసీ గణన జరగాలి, దాని తర్వాతనే ఎన్నికలకు పోవాలని ఎన్నికలకు జాప్యం అవుతుందన్నారు. ప్రభుత్వం బీసీల పట్ల అంకిత భావంతో ఉందన్నారు. గత ప్రభుత్వం కేంద్రంతో డిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీలా వ్యవహరించిందన్నారు.

# తెలుగు సాహితీ కీర్తి మకుటం డాక్టర్ సినారె:



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సినీ కవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 93వ జయంతి సందర్భంగా స్వరాభిషేకం పాటల విభావరి స్థానిక శ్రీ గ్రాండ్ బంకెట్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సామాజికవేత్త గుండా రమేష్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సుధాకర్ పి వి సి అధినేత మీలా మహదేవ్ మరియు గౌరవ అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ ఎం నాగేశ్వరరావు తో కలిసి సి నారాయణరెడ్డి చిత్రపటానికి పుష్ప మాల లు అర్పించారు, ఈ సందర్భంగా గాయని గాయకులు బుర్రి వెంకటేశ్వర్లు గుండా రమేష్ ఎం సరిత పసుపులేటి సుజాత వి విజయులు బృందం సినారె రచించిన పాటల సంగీత విభావరి తో శ్రోతలను అలరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి సినారె అందించిన సేవలు అజరామరమని వారు రాసిన 3500 సినీ గీతాలు తెలుగుజాతి ఉన్నంతవరకు శాశ్వతంగా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్రవేశాయని ప్రస్తుతించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆహ్వానితులుగా కవయిత్రి ఎస్సీ రోజా, హమీద్ ఖాన్, బాల భవన్ సూపరింటెండెంట్ బి రాధాకృష్ణారెడ్డి, నాగవెల్లి ప్రభాకర్, ఇంకా కళాకారులు కవులు రచయితలు పాల్గొన్నారు

## ఆరోజు రాలేకపోయాను యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జులై 28 చిక్కిరి.(శ్రీకాంత్)



మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల.యాదగిరి గౌడ్ లి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిమాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి ఈ నెల 26 వ తేదీ రోజున వర్కల.యాదగిరి గౌడ్ తండ్రి "కీర్తిశేషులు వర్కల.అంజయ్య గౌడ్ " పరమపదించిన విషయం విదితమే.ఆ సమయంలో కాలేశ్వరం సందర్శనలో ఉన్న సబితమ్మ లి ఆ రోజు రాలేకపోయారు.కావున ఈ రోజు అమీర్పేట్ గ్రామం చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాడసానుభూతి తెలియజేసిన మహేశ్వరం శాసన సభ్యురాలు లి.సబితా ఇంద్రారెడ్డిప్రజాప్రతినిధులు,తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,సబితమ్మ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వలిగొండ జూలై 28 ప్రజా గొంతుక.ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ చేశారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:పరిగి నియోజకవర్గం లోని ప్రజా భవన్ లో ఆదివారం రోజున చౌడాపూర్ మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,సలీమ్,మణ్యేం,సంటి యాదయ్య,కర్నె శ్రీను మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకురాలు మాధవి లత గారి చేతుల మీదుగా



అత్యంత స్ఫూర్తిదాయకమైన యువ సామాజిక పారిశ్రామికవేత్త అవార్డు అందుకున్న కర్ణ రాజ శేఖర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

పల్నాడు(జిల్లా),ఐపూర్(మండలం), ఊడిజర్ల గ్రామం కి చెందిన కర్ణ వెంకటేశ్వర రెడ్డి గారి కుమారుడు కర్ణ రాజ శేఖర్ రెడ్డి కిహైదరాబాద్ లో అరుదైన గౌరవం లభించింది, సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్ అవార్డులు ...గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన గౌరవ అవార్డు ప్రదానోస్థావ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కె వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎ1 ఫౌండేషన్ (కార్యదర్శి), అత్యంత స్ఫూర్తిదాయకమైన యువ సామాజిక పారిశ్రామికవేత్త అవార్డు కర్ణ రాజ శేఖర్ రెడ్డి అందుకున్నారు, భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలోని ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, కర్ణ రాజ శేఖర్ రెడ్డి భారత దేశంలోని తెలుగు రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ / తెలంగాణ రాష్ట్రాలలో కె వి ఆర్ ఫౌండేషన్ మరియు ఎ1ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు,ఆయన సేవలను గుర్తించి సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్ అవార్డులు ...గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును అందించారు, ఈ కార్యక్రమం హైదరాబాద్ లో కంట్రీ క్లబ్ బేగంపేట లో జరిగింది.దేశ వ్యాప్తంగా మొత్తం 72 మందికి ఈ అవార్డు లభించింది.కర్ణ రాజ శేఖ ర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నేను అన్నీ చూశాను. నా ఈ 19 ఏళ్లలో అన్నీ చూశాను కష్టాలు బాధలు కన్నీరు చూసాను అలాగే మన దగ్గర 10రూపాయలు ఉంటే ఎవరు వస్తారో అలాగే 100రూపాయలు ఉంటే ఎవరు వస్తారో 1లక్ష ఉంటే ,10లక్షలు ఉంటే ఎవరు వస్తారో చూశాను. డబ్బు ఒకటే జీవితానికి కావాలి ఆ డబ్బు లేకపోతె జీవితానికి అర్ధం ఉండదు.ఎందుకూ అంటునాను అంటే డబ్బు లేకపోతె మన బంధువులు కూడా దగ్గర కి రారు.ఈ ప్రపంచానికి నేను ఒకటే చెబుతునాను డబ్బు సంపాదించడం వాటినీ సేవ్ చేసుకోడం తెలుసుకొండి.కె.వి.ఆర్ బ్రాండ్ ఇంకో 2 సంవత్సరాలలో అభివృద్ధి చెందుతుంది. అలాగే నా ఆలోచన మనం ఒక సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేయడమేంటి ఆ సాఫ్ట్వేర్ కంపెనీ మనం పెట్టుకోని మనం 10మందికి ఉద్యోగాలు ఎందుకూ ఇవ్వకొడదు అని 100మందిలో 5గురు ఆలోచించినా నిరోద్యగం ఉండదు.తదుపరి కొన్ని రోజులు కె.వి.ఆర్ అనేది ఎవరి పేరు అలాగే కె.వి.ఆర్ గ్రూప్ నుంచి నెక్స్ట్ చేసే పనులు మీడియా వాలకి మరల ఇంకెప్పుడ్కైనా చెబుతాను.మీడియా వాల అందరకి ధన్యవాదాలు చెబుతు ముగిస్తున్నాను..

# యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ముఖ్య సమావేశం

ప్రజా గొంతుక /జనగామ





జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అదేశానుసారంయూత్ కాంగ్రెస్ లో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లా నుండి వివిధ పదవుల కోసం పోటి లో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాని ఉద్దేశించి బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ రానున్న యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఏ విధంగా ఓటింగ్లో (ఆగస్టు 5వ తేది నుండి సెప్టెంబర్ 5వ తేది వరకు) పాల్గొనాలో అదేవిధంగా అధిష్టానానికి అనుగుణంగా అందరం కలిసికట్టుగా ఒకే ప్యానల్ గా ఎన్నికల్లో పాల్గొనాలని మరియు యూత్ కాంగ్రెస్ గురించి మరిన్ని వివరాలు క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేష్ కృష్ణన్,జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కార్క సంతోష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి,యూత్ కాంగ్రెస్ నాయకులు కమలాకర్,శ్రీకాంత్, రాజేష్,అనిల్,ప్రకాష్,రవి,సన్నీ,దాసు, నారాయణా, వెంకట్ రాంరెడ్డి,పవన్ రాజ్,రమేష్,అనిల్,రాజేష్ నాయక్,హరీష్,శ్రీను, మల్లికార్జున్,వెంకట్ రెడ్డి, ప్రవర్ధన్,కమలాకర్,నాగరాజ్,రాజు గౌడ్, అఖిల్,కర్ణకర్, అరవింద్ గౌడ్, సుమన్ నాయక్,రమేష్,రాజు మరియు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన మచ్చ సందీప్

ప్రజా గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను బచ్చన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సందీప్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ త్రిఫ్ట్ ఫండ్ పథకం,చేనేత భీమా పథకానికి సంబంధించిన వివరాలు,చేనేత కార్మికులు ఎదురుకుంటున్నటువంటి సమస్యలను శాసనమండలి సమావేశాలలో ప్రస్తావించాలని త్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆదుకోవాలని తీన్మార్ మల్లన్నను కోరినట్లు తెలిపారు.ఈ పథకాన్ని కొనసాగించాలని కోరారు.అదే విధంగా నేతన్న భీమా పథకానికి సంబంధించిన వయో పరిమితిని 70 సంవత్సరాలకు కాకుండా 60 సంవత్సరాల పైబడి ఎవరైతే మరణించిన వారికి భీమా వర్తింప చేయాలి అని కోరినట్లు తెలిపారు.కళ్యాణ లక్ష్మీ పథకం లో భాగంగా నేతన్నలు తయారు చేసిన పట్టు చీరను కూడా ఇచ్చి నేతన్నలను ప్రోత్సాహించాలని పై విషయాలన్నీ తీన్మార్ మల్లన్న శాసనమండలి సమావేశాలలో ప్రస్తావించాలని కోరినట్లు తెలిపారు.




## బీజేపీ నాయకురాలు మాధవి లత గారి చేతుల మీదుగా
## అత్యంత స్ఫూర్తిదాయకమైన యువ సామాజిక పారిశ్రామికవేత్త అవార్డు అందుకున్న కర్ణ రాజ శేఖర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్





పల్నాడు(జిల్లా),ఐపూర్(మండలం), ఊడిజర్ల గ్రామం కి చెందిన కర్ణ వెంకటేశ్వర రెడ్డి గారి కుమారుడు కర్ణ రాజ శేఖర్ రెడ్డి కి హైదరాబాద్ లో అరుదైన గౌరవం లభించింది, సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్ అవార్డులు ...గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన గౌరవ అవార్డు ప్రదానోస్థావ కార్యక్రమంలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కె వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎ1 ఫౌండేషన్ (కార్యదర్శి), అత్యంత స్ఫూర్తిదాయకమైన యువ సామాజిక పారిశ్రామికవేత్త అవార్డు కర్ణ రాజ శేఖర్ రెడ్డి అందుకున్నారు, భారత దేశంలోని వివిధ రాష్ట్రాలలోని ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, కర్ణ రాజ శేఖర్ రెడ్డి భారత దేశంలోని తెలుగు రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ / తెలంగాణ రాష్ట్రాలలో కె వి ఆర్ ఫౌండేషన్ మరియు ఎ1ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు,ఆయన సేవలను గుర్తించి సౌత్ ఇండియా ఎలైట్ బ్రాండ్ అవార్డులు ...గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ అవార్డును అందించారు, ఈ కార్యక్రమం హైదరాబాద్ లో కంట్రీ క్లబ్ బేగంపేట లో జరిగింది. దేశ వ్యాప్తంగా మొత్తం 72 మందికి ఈ అవార్డు లభించింది.కర్ణ రాజ శేఖ ర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నేను అన్నీ చూశాను. నా ఈ 19 ఏళ్లలో అన్నీ చూశాను కష్టాలు బాధలు కన్నీరు చూసాను అలాగే మన దగ్గర 10రూపాయలు ఉంటే ఎవరు వస్తారోఅలాగే 100రూపాయలు ఉంటే ఎవరు వస్తారో 1లక్ష ఉంటే ,10లక్షలు ఉంటే ఎవరు వస్తారో చూశాను. డబ్బు ఒకటే జీవితానికి కావాలి ఆ డబ్బు లేకపోతె జీవితానికి అర్ధం ఉండదు.ఎందుకూ అంటునాను అంటే డబ్బు లేకపోతె మన బంధువులు కూడా దగ్గర కి రారు.ఈ ప్రపంచానికి నేను ఒకటే చెబుతునాను డబ్బు సంపాదించడం వాటినీ సేవ్ చేసుకోడం తెలుసుకొండి.కె.వి.ఆర్ బ్రాండ్ ఇంకో 2 సంవత్సరాలలో అభివృద్ధి చెందుతుంది. అలాగే నా ఆలోచన మనం ఒక సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేయడమేంటి ఆ సాఫ్ట్వేర్ కంపెనీ మనం పెట్టుకోని మనం 10మందికి ఉద్యోగాలు ఎందుకూ ఇవ్వకొడదు అని 100మందిలో 5గురు ఆలోచించినా నిరోద్యగం ఉండదు.తదుపరి కొన్ని రోజులు కె.వి.ఆర్ అనేది ఎవరి పేరు అలాగే కె.వి.ఆర్ గ్రూప్ నుంచి నెక్స్ట్ చేసే పనులు మీడియా వాలకి మరల ఇంకెప్పుడ్కైనా చెబుతాను.మీడియా వాల అందరకి ధన్యవాదాలు చెబుతు ముగిస్తున్నాను..

## గ్రామ దేవతను పూజించిన కె ఎస్ ఆర్ వ్యవస్థాపకులు రాజేశ్వరమ్మ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండలం,మోత్కూర్లి గ్రామంలో కట్ట మైసమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని పూజించిన లికేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలోదోమనర్సింలు,సతీష్,సారంగి,చంద్రయ్య,వెంకటయ్య,హన్మంతు,చెన్నయ్య,శివ కుమార్,ఆంజనేయులు,కృష్ణ,నరేష్,అంజి,పెద్దనర్సింలు,బాగ్యమ్మ,సుక్కమ్మ,భక్తులు,గ్రామస్తుల ు మరియు తదితరులు పాల్గొన్నారు.

